# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం | 3 | ఏప్రిల్ | 2025| పేజీ: 7




## ఎల్ఆర్ఎస్ రాయితీ గడువు పెంపు



భువనగిరి, ఏప్రిల్ 2(మనం న్యూస్): లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్ )లో 25 శాతం రాయితీని ఈ నెల వరకు కొనసాగిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

7 లో



- రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు
- ఎన్ ఆర్ జి ఎస్, పెన్షన్స్, యూనిఫార్మర్స్, సెర్ప్ కు సంబంధించిన పనులు వేగవంతం చేయాలి
- ఎంపీఓ మృతికి సంతాపం
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

# మహిళా సంఘాలతో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు

మహిళా సంఘాల ద్వారా జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు, డిపిఎంలు, ఏపీవోలు, అధికారులతో రాజీవ్ యువ వికాస పథకం అమలు యంజిఎన్ఆర్ఈఆర్జిఎస్ ,పెన్షన్స్, సెర్ప్ ,ఇందిరమ్మ ఇల్లు ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సోలార్ విలేజ్ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా మునగాల మండలంలోని ఎంపీఓ తార శ్రీనివాసరావు అకాల మరణం పట్ల కలెక్టర్ అతని కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు, అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ప్రభుత్వం తరఫున పూర్తి సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... సూర్యాపేట, మనం ప్రతినిధి

# సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

7 లో

## లబ్ధిదారులందరూ సన్న బియ్యం పథకాన్ని సక్రమంగా వినియోగించుకోవాలి

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి



మిర్యాలగూడ/అడవిదేవులపల్లి, మనం న్యూస్

ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అమలు అవుతాయని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోని తద్వారా అభివృద్ధి చెందాలని మిర్యాలగూడ నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి అన్నారు. బుధవారం నాడు మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణలో గల మహిషశురామార్ధిని ఆలయ ప్రాంగణం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి ఆయన లబ్ధి దారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు.



ఉత్సవాలు జరిగే చోట మౌలిక వసతులు కల్పించాలి
నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

# మహానీయుల ఉత్సవాల నిర్వహణకు అందరు సహకరించాలి

7 లో

బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల జయంతి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అందరు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్,ఏప్రిల్ 14 న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణ విషయమై బుధవారం ఆమె ఉదయాదిత్య భవన్ లో వివిధ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ రెండు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు వివిధ సంఘాల నాయకుల అభిప్రాయాలను పరిగణలో తీసుకోని విజయవంతం చేసేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

- నల్లగొండ, మనం ప్రనిధి

## వేలిశాలలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



**తిరుమలగిరి, ఏప్రిల్ 02 మనం న్యూస్:** తిరుమలగిరి మండలంలోని వెలిశాల క్రాస్ రోడ్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు కుంభం సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. క్రాస్ రోడ్ వద్ద ఉన్న సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు దూపటి రాములు గౌడ్, ఆకుల రమేష్ గౌడ్, దూపటి శంకర్ గౌడ్, పల్లె కృష్ణ గౌడ్, కుంభం మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్నే పల్లిలో సన్నబియ్యం పంపిణీ



**అడవిదేవులపల్లి, ఏప్రిల్ 2(మనం న్యూస్):** మండల పరిధిలోని బాల్నే పల్లి గ్రామం లో రేషన్ షాప్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మకముగా లబ్ధిదారులకు అందజేస్తున్న సన్నబియ్యం ను బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దశరథ నాయక్ చేతుల మీదుగా గ్రామం లోని లబ్ధిదారులకు అందజేసినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ దందాకు తెలంగాణ ప్రభుత్వం చెక్ పెట్టిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా పేదలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందని అన్నారు. సి ఎం రేవంత్ రెడ్డి హామీలో భాగంగా వారి నిర్ణయం తో పెద్దలు తినే సన్న బియ్యం బువ్వా, ఇప్పుడు పేదలకు సైతం లభిస్తుండడంతో తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులు సంబరపడుతున్నారని అన్నారు.ఇకనుంచి కాంగ్రెస్ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు ప్రతి నెల ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

## నరసింహ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన లయన్స్‌క్లబ్



**తిరుమలగిరి, ఏప్రిల్ 2(మనం న్యూస్):** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మున్సిపాలిటీ కేంద్రంలోని సుందరయ్య కాలనీకి చెందిన కటారి నరసింహ కుటుంబానికి దాత కాకి వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా 5016 లు బుధవారం అందజేశారు. పేద కుటుంబానికి అందించిన డబ్బులను నరసింహ కుమార్తె పేరు మీద 5016 రూపాయలు పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్డ్ చేశారు..మరో దాత పద్మారెడ్డి 2000, రూపాయలు లయన్ జలగం రామచంద్రన్ గౌడ్ 1000రూపాయలు, కాసర్ల జహేంద్ర సింహారెడ్డి జన్మదిన సందర్భంగా 2000 రూపాయలు. మొత్తం 10016 రూపాయలు పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్డ్ డిపాజిట్టు చేసి బ్యాండ్ ను అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సోమేష్ , కార్యదర్శి గణేష్ , కోశాధికారి రమేష్, రామ చంద్రు గౌడ్, మాజీ అధ్యక్షుడు, పద్మారెడ్డి, మాజీ అధ్యక్షుడు కాకి వెంకటరెడ్డి , సుందర్, బుక్క శ్రీను, అయిత శ్రీను , గిరిగౌడ్ పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



**గుండాల, ఏప్రిల్ 2(మనంన్యూస్):** మండలంలోని గంగాపురం గ్రామంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ సహకారంతో బుధవారం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షులు బుక్క చంద్రశేఖర్ గుప్తా, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పింగిలి విజయ్ రెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు కాలి శ్రీను, పార్టీ నాయకులు యాదగిరి, గొల్లపల్లి సురేష్, అల్వాల సునేందర్, ధార యాగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**చిలుకూరు, ఏప్రిల్ 2(మనం న్యూస్):** చిలుకూరు గ్రామంకు చెందిన మంకెన లింగయ్య, మొక్క కోటయ్యలకు ప్రభుత్వం నుండి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చిలుకూరు, కోదాడ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్లు బాల్రెడ్డి, యడవెల్లి పుల్లారావులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి సహకారంతో చెక్కులు మంజూరు అయినట్లుగా తెలిపారు.

# తిరుమలగిరిలోపాపన్న గౌడ్ 315వ వర్ధంతి



**తిరుమలగిరి, ఏప్రిల్ 2 మనం న్యూస్:** తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని పూలే - అంబేద్కర్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి కార్యక్రమాన్ని సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పులుసు వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గారు 16వ శతాబ్దంలోనే బహుజన రాజ్యాధికారం కోసం ఎలాంటి ధన బలం అదేవిధంగా పూర్వ తన కుటుంబ రాజకీయ బలం లేకున్నా నమ్ముకున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ , మైనార్టీ మిత్రులు ,నాయకులు కార్యకర్తలతోటే ఒక గెరిల్లా సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆనాటి ఔరంగాజేబు మీద కొట్లాడి భువనగిరి కోట తో పాటు 26 కోటలను చేజిక్కించుకొని బహుజన రాజ్యాన్ని ఏర్పాటు చేసి గోల్కొండ కోట మీద కూడా బహుజన జెండాను ఎగరేసిన బహుజన తెలంగాణ ఛత్రపతి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజు అని అన్నారు. అలాగే ఆత్మగౌరవం కోసం శత్రువుల చేత జిక్కి వారి చేత చంపబడటం కంటే తన బల్లెంతో తన గుండెలో పడుచుకొని ఆత్మగౌరవాన్ని చాటి చనిపోయిన వీరునిగా గుర్తించాలని, ఆత్మగౌరవం కంటే ఏది ముఖ్యం కాదని బహుజనులు అంత ఏకమైతే మళ్లీ రాజ్యాధికారం తెలంగాణలో మన వశం అవుతుందని తెలిపారు . పీడిత ప్రజలకోసం పోరాటం చేసి గోల్కొండ కోట ని ఏలిన సర్వాయి పాపన్న గారి ఆశయ సాధనలో ముందుకు సాగుతాం అని అన్నారు ఈ కార్యక్రమం లో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు గిలకత్తుల రమేష్ గౌడ్, సిపిఎం పార్టీ నాయకులు కడెం లింగయ్య యాదవ్. బిఆర్ఎస్ జిల్లా నాయకులు కందుకూరి ప్రవీణ్ కుమార్. డాక్టర్ రామచంద్రన్ గౌడ్. డాక్టర్ గిరి గౌడ్. డాక్టర్ సాయి గౌడ్. గిల కత్తుల మల్లయ్య గౌడ్ గిలకత్తుల హనుమంత్ గౌడ్. కారు పోతుల నరేష్ గౌడ్ అనంతుల నరేష్ గౌడ్ కొంపెల్లి వీరమల్లు గౌడ్. పానుగంటి శ్రీను, మురళి, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపులలో భారత ప్రధాని ఫోటో ఏర్పాటు చేయాలి



- బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి

**నేరేడుచర్ల, ఏప్రిల్ 2 మనం న్యూస్:** భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోలు రేషన్ షాపులలో ప్రదర్శించాలని బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో బుధవారం ఆమె బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి రేషన్ షాపులను పరిశీలించారు. సన్న బియ్యం పంపిణీ చేసే సమయంలో వెళ్ళి పరిశీలించి అన్ని రేషన్ షాపుల వద్ద కేంద్ర ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రకారం భారత ప్రధాని మోడీ ఫ్లెక్సీని , తగిన సైజులో, ప్రజలకు కనపడేలా ఏర్పాటు చేయాలని లేని పక్షంలో చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి వ్యక్తి తీసుకునే 6 కేజీల సన్నబియ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా కేవలం 1 కేజీ మాత్రమేనని, కేంద్ర ప్రభుత్వం మాత్రం 5 కేజీలు సన్నబియ్యం ఇస్తున్నదని, డబ్బు రూపంలో చెప్పాలంటే రాష్ట్ర ప్రభుత్వం వాటా కేజీకి కేవలం 10 రూపాయిలు మాత్రమేనని, అదే కేంద్ర ప్రభుత్వం అయితే ఒక కేజీకి 40 రూపాయిలు ఇస్తున్నదని ప్రజలు ఈ విషయాన్ని ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, పాలకీడు మండల అధ్యక్షులు న.రి. నాయక్, జిల్లా కన్వీనర్ సంకలమద్ది. సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర నాయకులు బాల. వెంకటేశ్వర్లు, కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల. నరేందర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు తాళ్లూరి రమేష్ నాయుడు, అంబటి నాగేశ్వరావు, కాంపెల్లి. నారాయణ రెడ్డి,చింతకుంట్లు.రాజేష్ రెడ్డి,దేవిరెడ్డి.నాగిరెడ్డి, జూలూరి అశోక్, కాల్వ.సైదులు లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులను కంటికిరెప్పలా కాపాడుకుంటాం

- బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా నిలబడుతుంది
- మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్



**కోదాడ,ఏప్రిల్ 02(మనం న్యూస్):** మండల పరిధిలోని రామ లక్ష్మీపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అన్నెం అంజిరెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు బైక్ పైనుండి కిందపడి కాలుకి దెబ్బతాకడం,మాజీ మండల కో అప్షన్ సభ్యులు షేక్ ఉద్దండు వెన్నుముఖ సంబంధిత సమస్యతో భాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ వారిని స్వయంగా కలిసి పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని వ్యక్తిగతంగానూ,పార్టీ పరంగానూ అన్ని విధాలుగా సహాయం చేస్తామని హామీ ఇచ్చి భరోసా కల్పించారు.ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తగు సూచనలు చేశారు.అనంతరం రోడ్డు ప్రమాదంలో అకారణంగా కాలం చేసిన కాకునూరి వెంకట్ రెడ్డి,మేళ్లచెర్వు భద్రమ్మ,పోయిల రమాదేవి ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రఘాడ సానుభూతి తెలియజేసి వారిని ఓదార్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి,మండల నాయకులు ముత్తవరపు రమేష్,గంటా శ్రీనివాస్ రావు,దొంగల లక్ష్మి నారాయణ,శెట్టి సురేష్ నాయుడు,పొట్టా కిరణ్,అన్నెం వెంకట్ రెడ్డి,జిల్లా బోసుబాబు,పోశం పూర్ణయ్య,వట్టెం వెంకటేశ్వర్లు,పోశం కొండలు,గడ్డం వేణు,బెల్లంకొండ వెంకటేశ్వర్లు,అన్నెం వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిడ్డ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 2 (మనం న్యూస్):** ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఉనికి లేదనే తరుణంలో కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలకు మనోధైర్యాన్నిచ్చి ఆలేరు నియోజకవర్గంలో ఐదు సంవత్సరాలుగా విస్తృత పర్యటనలు చేసి ఎంతో మందికి సహాయ సహకారాలను అందించి న బీర్ల ఐలయ్య ను అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించడం జరిగిందని బీసీ బిడ్డ అయిన బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ సాంబేష్ అన్నారు. బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇస్తే ఆలేరు నియోజకవర్గం శశ్యామలమవుతుందని సోనియా గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వేడుకుంటున్నట్లు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో ఆలేరు నియోజకవర్గం అన్ని రంగాలలో వెనుకబడిందని బీర్ల ఐలయ్య ఎమ్మెల్యే అయిన తర్వాత ఆలేరు నియోజకవర్గం సస్యశ్యామలం గా మారేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని, బీసీ బిడ్డకు మంత్రి పదవి ఇవ్వాలని అన్ని వర్గాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి నరసింహ, బందారపు రాము, అనంతల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# భూములను అమ్మే ప్రయత్నాన్ని ప్రభుత్వం విరమించు కోవాలి




**మేళ్లచెరువు ఏప్రిల్ 2 మనం న్యూస్:** రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మేళ్లచెరువు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ . ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు విశ్వవిద్యాలయ భూముల అమ్మకాలను వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నిన్న నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి యువజన సిపిఎం నాయకుల పై లాఠీచార్జిని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వట్టేపు సైదులు మాట్లాడుతూ నిన్న శాంతియుతంగా విద్యార్థి సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ముందు భూముల అమ్మకాలను వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న వారిని అక్రమంగా అరెస్టు చేయడం నిర్బంధించడం లాఠీ ఛార్జ్ చేయడం అమానుషమని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా నిన్న రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం పార్టీ నాయకులను కార్యకర్తలను అక్రమంగా ముందస్తు అరెస్టు చేయడం దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం యూనివర్సిటీ భూములను అమ్మే ప్రయత్నం మానుకోవాలని పర్యావరణాన్ని కాపాడటానికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చారని హామీలు అమలు చేయడంలో రేవంత్ రెడ్డి.సర్కార్ విఫలమైందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇల్లు లేని ప్రతి పేద కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం అన్యాయమని వారన్నారు. మండలంలో 15 గ్రామాల పేదల పరిస్థితి ఈ రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. 57 సంవత్సరాలు మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తామన్న హామీ ఏమైంది అని ఆయన విమర్శించారు. కొత్త రేషన్ కార్డులు జారీ ప్రక్రియ లేని లేదని ఆయన అన్నారు. ఇంకా అనేక హామీలు ఇచ్చారని ఇప్పుడు వాటి ఊసే ఎత్తటం లేదని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే ప్రజా అగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోసిపిఎం ప్రజాసంఘాల నాయకులు బి సైదులు జి సైదులు మేడిపల్లి అశోక్ శీను నరసింహారావు నరేష్ సాంబయ్య చంటి గురవయ్య దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

# హెచ్ సి యు భూముల వేలాన్ని విరమించుకోవాలి




- హెచ్ సి యు విద్యార్థులను అరెస్టులు చేయడం సిగ్గు చేటు
- బిఆర్ఎస్ నాయకులు మట్టపల్లి వెంకట్ యాదవ్

**తుంగతుర్తి, ఏప్రిల్ 2 (మనం న్యూస్):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ( హెచ్ సి యు ) భూముల అమ్మకానికి వ్యతిరేకంగా యూనివర్సిటీ విద్యార్థులు చేపట్టిన నిరసన కార్యక్రమం పై ,పోలీస్ ల పాశవిక దాడి మరియు అరెస్ట్ లు చేయడం సిగ్గు చేటని భూముల వేలాన్ని తక్షణమే ప్రభుత్వం విరమించుకోవాలని బిఆర్ఎస్ నాయకులు మట్టిపల్లి వెంకట్ యాదవ్ అన్నారు. ఆయన మండల కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూవి వేలాన్ని ఆపి అట్టి భూమిని కాపాడాలని కోరారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మకం నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ప్రతిపక్షం లో ఉన్నప్పుడు హెచ్ సి యు విద్యార్థులకు అండగా ఉంటామని రాహుల్ గాంధీ చెప్పిన మాటలు, నీటి మూటలు గానే మిగిలాయని అన్నారు . యూనివర్సిటీ విద్యార్థుల పై దాడి, భూములు అమ్మకం నిర్ణయం పై రాహుల్ గాంధీ స్పందించాలని విద్యార్థుల పై లాఠీ ఛార్జ్ చేయడం దుర్మార్గమని తక్షణమే ప్రభుత్వం భూముల కేటాయింపుల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుంట మధు ,జావేద్,నవీన్ ,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# 11వ వార్డులో సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు

**హాజరైన గౌడ సంఘం రాష్ట్ర నాయకులు తండు సైదులు గౌడ్**



**నల్లగొండ, ఏప్రిల్ 2 (మనం న్యూస్) :** బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో కల్లుగీత కార్మిక హక్కుల కోసం ప్రభుత్వాలపై పోరాడాలని గౌడ సంఘం రాష్ట్ర నాయకులు తండు సైదులు గౌడ్ ,సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య లు పిలుపునిచ్చారు. బుధవారం 11వ వార్డు కతాల గూడెంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16వ శతాబ్దంలోని బహుజనులందరినీ కలుపుకొని గోల్కొండ ను ఏలిన చరిత్ర పాపన్నది అని అన్నారు. ఆయన స్ఫూర్తితో నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న బడుగు బలహీన వర్గాల, చేతివృత్తిదారుల హక్కులకు నష్టం కలిగిస్తున్న విధానాలపై పోరాటాలు నిర్వహించాలని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పార్లమెంటులో ఆమోదించాలని డిమాండ్ చేశారు. కల్లుగీత కార్మికులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తున్న సేఫ్టీ కిట్లు నామమాత్రంగా ఊరుకో కోడి ఇంటికో ఈక అన్న చందంగా అక్కడ ఒకటి అక్కడ ఒకటి ఇచ్చి చేతులు దులుపుకున్నారని అన్నారు.కతాల్ గూడ లో కల్లు గీసే కార్మికులకు ఇంతవరకు ఒక్కటి సేఫ్టీ కిట్టు కూడా రాలేదని అన్నారు. కల్లుగీసే కార్మికులకు ప్రభుత్వం ఐదు ఎకరాల భూమి కేటాయించి తాటి ఈత వనాల పెంచాలని, కల్లుకు ప్రత్యామ్నాయ మార్కెట్ సౌకర్యం కల్పించి కల్లుగీత కార్మికుల జీవనోపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులు పాలకూ రి సంతోష్ గౌడ్, ఉపాధ్యక్షులు పజ్జూరి ప్రదీప్ గౌడ్ కోశాధికారి దండంపల్లి అనిల్ గౌడ్, మాజీ కౌన్సిలర్ దండెంపల్లి సత్తయ్య, వార్డు గౌడ సంఘం నాయకులు, కల్లు గీత కార్మికులు పజ్జూరి అంజయ్య దండెంపల్లి మారయ్య,యాదయ్య, పజ్జూరి పరమేష్, పనస చంద్రయ్య, పజ్జూరి అశోక్ గౌడ్, కార్తీక్, పనస దేవేందర్, పాలకూరి శ్రీహరి, పజ్జూరి సత్యనారాయణ ,పల్లె నగేష్, పాలకూరి చిరంజీవి, మాధగోని యాదగిరి ,చేవుగోని వెంకన్న, పామనగుండ్ల రాజు, దండెంపల్లి నరసింహ, లక్ష్మణ్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



**చిలుకూరు, ఏప్రిల్ 2(మనంన్యూస్):** చిలుకూరు బాపూజీ శాఖా గ్రంథాలయంలో జై గౌడ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో బుధవారం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జై గౌడ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సురగాని లింగయ్య గౌడ్ మాట్లాడుతూ పాపన్న గౌడ్ ఆదర్శప్రాయుడని కొనియాడారు. అనంతరం ఆయన చిత్ర పటంకు పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కడియాల వెంకటేశ్వర్లు, గౌడ సంఘం ఉపాధ్యాయులు బంధం వెంకటేశ్వర్లు, గుండు ఆదినారాయణ, కొండా ధనమూర్తి, కొండా రామాంజినేయులు, కొండా వెంకటేశ్వర్లు, సంఘం నాయకులు అమరగాని కాశయ్య, కొండా శేషయ్య, కొండా వీరబాబు, నరేష్, నాగేందర్ పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, గౌడ సంఘం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# చిరుధాన్యాల విలువ దారిత ఉత్పత్తులపై మహిళలకు అవగాహన




**గరిడేపల్లి,ఏప్రిల్ 2,(మనం న్యూస్):** నిత్యం మనం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలను ఉపయోగించడం ద్వారా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని గడ్డిపల్లి కె.వి.కె ఇంచార్జ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి నరేష్ తెలిపారు.మండలంలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన్ కేంద్రంలో షెడ్యూల్ తెగల ఉప ప్రణాళికలో భాగంగా షెడ్యూల్ తెగలకు చెందిన 30 మంది మహిళలకు చిరుధాన్యాలతో తయారు చేసే ఉత్పత్తులపై మూడు రోజులపాటు నిర్వహించే శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మహిళలకు చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తులపై ఆయన అవగాహన కల్పించారు. చిరుధాన్యాలైన రాగులు,జొన్నలు,సజ్జలు,కొర్రలు తదితర వాటితో చేసుకునే బేకరీ ఉత్పత్తులైన రాగి లడ్డు,జొన్న బిస్కెట్లు,జొన్న మురుకులు మొదలైనది తయారు చేసుకోవచ్చు అన్నారు.వీటి ద్వారా మార్కెటింగ్ పై దృష్టి పెట్టి తయారుచేసిన వాటిని విక్రయించి ఆర్థిక స్వాలంబన పొందవచ్చు అన్నారు.శిక్షణ పొందిన అనంతరం మహిళలు గ్రూపుగా ఏర్పడి బేకరీ యూనిట్ పెట్టుకోవాలని ఆయన సూచించారు.గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎం సుగంది మాట్లాడుతూ చిరుధాన్యాల తో తయారుచేసిన ఉత్పత్తుల్లో ఉన్న పిండి పదార్థాలు,మాంసకృత్తులు, వరి,గోధుమ కంటే నెమ్మదిగా జీర్ణమవుతాయని తెలిపారు.ఈ ఆహార పదార్థాలు మధుమేహ వ్యాధిగ్రస్తులు ఊబకాయంగా ఉన్న వారికి ప్రధానమైన ఆహారమని తెలిపారు.వీటి తయారీలో చిరుధాన్యాల పిండి,బెల్లం,నెయ్యిని మాత్రమే ఉపయోగిస్తున్నామని,మైదా,పంచదార,డాల్డా లాంటి పదార్థాలు వాడకుండా తయారు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.చిరుధాన్యాలలో కొవ్వులు తక్కువ శాతం లో ఉండటం వలన రక్తంలో కొవ్వు శాతాన్ని తగ్గిస్తుందని,రక్తపోటుతో బాధపడే వారికి ఇవి మంచి ఆహారమని అను తెలిపారు. చిరుధాన్యాల పై పొరల్లో ఉన్న ఫైట్ న్యూట్రియన్స్ ఆరోగ్య రక్షణకు ఎంతో ఉపయోగపడతాయని ఇవి రోగ నిరోధక శక్తి పెరగడానికి తెలిపారు.చిరుధాన్యాలలో ఉండే పీచు పదార్థం రక్తంలోని చక్కెర శాతం తొందరగా పెరగనియ్యకుపోవడం వలన షుగర్ పేషెంట్స్ లకు చక్కర శాతం కంట్రోల్లో ఉండటమే కాక త్వరగా ఆకలి కాకుండా ఉంటుందని వివరించారు.ఆసక్తిగా ఉన్న మహిళలకు శిక్షణ,సలహాలు, సూచనలను ఎల్లప్పుడూ అందిస్తామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మిర్యాలగూడలోని శ్రీనివాస్ నగర్ కు చెందిన రాణి చిరుధాన్యాల బేకరీను పెట్టుకొని నిర్వహిస్తుందని,తన అనుభవాలను శిక్షణ పొందుతున్న మహిళలతో పంచుకున్నారు.

# ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని నిర్మించాలి

- గౌడ సంఘం నాయకులు

**తుంగతుర్తి, ఏప్రిల్ 2(మనం న్యూస్):** బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి గోల్కొండ కోట జయించి సబ్బండ వర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ సంఘం నేతలు అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని 365 వ జాతీయ రహదారి పక్కన గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద పాపన్న గౌడ్ 315 వ, వర్ధంతి వేడుకలను తుంగతుర్తి మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి గౌడ సంఘం మండల అధ్యక్షులు తునికి సాయిల్ గౌడ్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ 17 వ ,శతాబ్దంలోని పాపన్న గౌడ్ బహుజనుల కోసం పోరాడారన్నారు .నాటి పాలకులను ఎదిరించి సామాన్యులకు న్యాయం జరిగేలా పోరాటం చేసిన గొప్ప యోధుడని కొనియాడారు. స్వయంగా కొంత రాజ్యాన్ని ఏర్పాటు చేసుకొని పాలన సాగించారన్నారు. నేడు ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పోరాడాలని పిలుపునిచ్చారు. బహుజన రాజ్యాధికారం కోసం పాపన్న గౌడ్ ఉద్యమంచిన తీరు ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. పాపన్న బాటలో బహుజనులు ముందుకెళ్లాలన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జన్మించిన జిల్లా జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును పెట్టాలని మండల గౌడ సంఘం అధ్యక్షులు తునికి సాయిలు గౌడ్, గౌడ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ట్యాంక్ బండి పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు తునికి సాయిలు గౌడ్, గౌడ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పులుసు



వెంకటనారాయణ గౌడ్, గుండగాని అంజయ్య గౌడ్, గడ్డం ఉప్పలయ్య గౌడ్, పులిపంపుల సైదులు గౌడ్, తొట్ల సుధాకర్ గౌడ్, కొల్లు చిన్ని గౌడ్, పొదిల శ్రీరాములు గౌడ్, కునియాత్ నవీన్ కుమార్, గుండ్ల సత్యనారాయణ గౌడ్, చిర్ర నరేష్ గౌడ్, తునికి శ్రీనివాస్ గౌడ్, పాలకుర్తి వీరయ్య గౌడ్, తాడూరి సైదులు గౌడ్, గోపగాని వెంకన్న గౌడ్, పొడేటి రావణ్ గౌడ్ పాల్గొన్నారు.



# సీతారామ కళ్యాణానికి మహిళా భక్తుల సేవలు



**గరిడేపల్లి, ఏప్రిల్ 2,(మనం న్యూస్):** మండల కేంద్రమైన గరిడేపల్లి లోని శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించే సీతారాముల కళ్యాణం కోసం అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు.దీనిలో భాగంగా స్థానిక మహిళా భక్తులు సహజ గంగా పసుపు కొమ్ములను కొట్టి పసుపును బుధవారం తయారు చేశారు.స్వామివారి కల్యాణానికి అవసరమయ్యే వస్తువులను సహజసిద్ధమైనవి సమర్పించేందుకు మహిళా భక్తులు గత వారం రోజులుగా వివిధ రకాల సేవలను చేపడుతున్నారు.ప్రతిరోజు ఉదయం భజన కార్యక్రమాలతో పాటు గోటి తలంబ్రాలు,పసుపు కొట్టడం లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.వీటిని మహిళా భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు అందిస్తున్నారు.కార్యక్రమంలో మహిళా భక్తులు బొంత నాగమ్మ,పోలిశెట్టి ధనమ్మ,ఓరిగంటి సుజాత,గుంటూరు నాగమణి,పైడిమర్రి శైలజ,ముచ్చర్ల సునీత తో పాటు పలువురు మహిళా భక్తులు పాల్గొన్నారు.

# చలివేంద్రంను ప్రారంభించిన బెటాలియన్ కమాండెంట్



**నల్గొండ, ఏప్రిల్ 2 (మనం న్యూస్):** శ్రీ జగిని టెక్స్ టైల్స్, జగిని దంత వైద్య శాల సంయుక్తగా నిర్వహిస్తున్న చలివేం ద్రాన్ని ఈ రోజు 12 వ బెటాలియన్ ప్రాంగణం నందు బెటాలియన్ కమాండెంట్ కె వీరయ్య బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జగిని వెంకన్న సామాజిక సేవల పట్ల,మా ఆఫీస్ ప్రాంగణం లో విజిటర్స్ కూర్చోవటానికి బెంచీలు ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు.జగిని టెక్స్ టైల్స్ అధినేత వెంకన్న మాట్లాడుతు గత పదమూడు సంవత్సరాలనుండి పట్టణ ప్రధాన కూడళ్ళలో పదకొండు చలివేంద్రంలు నిర్వహిస్తున్నమన్నారు. సామాజిక సేవలు ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. మా జగిని దంత వైద్య శాల ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు చేస్తునమని తెలిపారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ ఆదిత్య, అసిస్టెంట్ కమాండెంట్.వెంకన్న నర్సింగ్, ఆంజనేయ రెడ్డి, ఆర్ ఐ లు కృష్ణ అర్జున్ రావు, రాజు, యుగంధర్, ప్రవీణ్, ఆర్.ఎస్.ఐ లు,నాగరాజు,కృష్ణ మరియు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 2 (మనం న్యూస్):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమి అమ్మకాలను నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోచంపల్లి పట్టణ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల పట్టణ కార్యదర్శులు కోట రామచంద్రారెడ్డి, దుబ్బాక జగన్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హెచ్ సి యూ భూముల అమ్మకాలను సి పి ఎం పార్టీ కండిస్తుంది అని, భూములను కాపాడేందుకు పోరాడుతున్న విద్యార్థుల పైన అక్రమంగా కేసులను ప్రభుత్వం పెట్టించిందని వెంటనే అక్రమ కేసులను ఎత్తివేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను గాని ప్రభుత్వ భూములను కాపాడల్సింది పోయి వారే అమ్మకానికి పెట్టడం అన్యాయం అని అన్నారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, నాయకులు జంగారెడ్డి, పాండురంగారెడ్డి, అనసూయ, సాయి, వెంకటేషు, శ్రీరాములు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవే లక్ష్యంగా వాసవి క్లబ్ సేవలు

- గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు గెల్లి సతీష్ కుమార్

**గరిడేపల్లి,ఏప్రిల్ 2,(మనం న్యూస్):** సమాజ సేవే లక్ష్యంగా వాసవి క్లబ్ పనిచేస్తుందని,సమాజ సేవను అందించేందుకు ముందుకు వచ్చే స్వచ్ఛంద సంస్థలకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా సహకారాన్ని అందించాలని గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్ కుమార్ కోరారు.మండల కేంద్రమైన గరిడేపల్లిలో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్,రీజినల్ చైర్మన్ బెలిద భరత్ పుట్టినరోజు సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.నిరుపేద కుటుంబాలకు అండగా ఉండటమే కాకుండా అనేక సేవా కార్యక్రమాల్లో వాసవి వనిత క్లబ్ లు పాలుపంచుకుంటున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ప్రస్తుత సమాజంలో సేవా కార్యక్రమాలను చేపట్టిన వారికి ప్రతి ఒక్కరూ చేయూతనందించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో వనిత క్లబ్ అధ్యక్షురాలు గెల్లి పుష్పలత,ప్రధాన కార్యదర్శి ఇలీంద్ర సురేష్,ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ లక్ష్మణ్,జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరంగం ప్రసాద్,కందిబండ కృష్ణమూర్తి పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నాగార్జునసాగర్ ,ఏప్రిల్ 2 మనం న్యూస్:** నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువ తేజం కార్యక్రమంలో భాగంగా ఈనెల 5వ తారీకు శనివారం ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ కంపెనీల ద్వారా నిరుద్యోగ యువతీ యువకుల మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.అర్హతలు..1. పదవ తరగతి/ ఇంటర్/డిప్లమా/ఫార్మసీ/డిగ్రీ/ ఇంజనీరింగ్/పీజీ స్థాయి విద్యార్థులు వయస్సు 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాలు లోపు వారు మీ యొక్క వివరాలను పోలీస్ స్టేషన్లో వెంటనే నమోదు పరుచుకోవాలి. 2. ఇట్టి జాబ్ మేళా లో వందకు పైగా కంపెనీలు, 2500 వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయి. 3. జాబ్ లో సెలెక్ట్ అయిన వారందరికీ వారి అర్హతలను బట్టి కనీస జీతం 13000/- రూపాయలు ఇవ్వబడును..కావున ఈ యొక్క అద్భుత అవకాశం నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండరడ్స్ పై అవగాహన పెంచుకోవాలి



**భువనగిరి, ఏప్రిల్ 2(మనం న్యూస్):** బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండరడ్స్ (బిఐఎస్) విధులు, నూతన ప్రమాణాలు, నాణ్యత నియంత్రణ చర్యలు, పరిశ్రమలకు ఇచ్చే సర్టిఫికెట్లు మరియు వినియోగదారులకు లభించే ప్రయోజనాలను తెలియజేయడానికి బీఐఎస్ చేపట్టిన అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అధికారులను కలిసి బ్రోచర్లు అందజేయడం జరిగిందని క్యాట్కో రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య, జిల్లా బాధ్యులు కొడారి వెంకటేష్ లు తెలిపారు. బుధవారం వారు మీడియాతో మాట్లాడుతూ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండరడ్స్ (బిఐఎస్), ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం - మార్చి 15 -2025 తర్వాత మార్చి 16 నుండి ఏప్రియల్ 05 వరకు జిల్లా వ్యాప్తంగా జిల్లా అధికారులను కలిసి 'క్వాలిటీ కనెక్ట్ క్యాంపేయిన్7.0' పై అవగాహన కల్పిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల క్లబ్ లో సభ్యులు తోట సాయి ప్రణీత్, ఆకోజు విరాట్ లు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందించాలి



**పెన్ పహాడ్, ఏప్రిల్ 02 (మనం న్యూస్):** ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందించాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు చినపంగీ నరసయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో ప్రజా సమస్యల అధ్యయనం కార్యక్రమంలో భాగంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర సర్వే నిర్వహించి ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన మిషన్ భగీరథ నీరు చీదెళ్ల గ్రామంలోని అన్ని ప్రాంతాలకు రావడంలేదని అన్నారు. మిషన్ భగీరథ కింద రెండు హెవీ ట్యాంకులు నిర్మించగా దానిలో ఒకటైన బోడగుట్ట మీద ఉన్న ట్యాంకు ఉపయోగం లేకుండా పోయిందని దానిని తక్షణమే రిపేర్ చేసి ఒక ప్రాంతానికి తాగునీరు అందించాలని కోరారు. గ్రామంలో పలు ప్రాంతాలలో మిషన్ భగీరథ పైప్ లైన్లకు ఎల్టిలైన్ వేయకుండా ఉండటం వలన బోర్ల నుండి వచ్చే నీరు మొత్తం కలుషితం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రత్యేక అధికారులు చొరవ తీసుకొని గ్రామ మొత్తానికి ఎల్ టి లైన్ వేసి త్రాగునీరు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మాదారం నుంచి చీదెళ్ల వరకు గత రెండు నెలల క్రితం బీటీ రోడ్డు సాంక్షన్ అయినది కావున వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు, గ్రామ శాఖ కార్యదర్శి కొండమీది రాములు, పార్టీ సభ్యులు కొండమీది గోపయ్య, కొండమీది ఎంకన్న, కొండవీటి మల్సూరు ,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న కేశగాని సైదులు, ప్రకాశం, దేశ గాని వెంకటేశం, లకుమళ్ళ నరసయ్య, కొండమీది శ్రీను, బెల్లంకొండ వెంకన్న, కొండమీద సైదులు, కొండమీది సుధాకర్, పోతురాజు ప్రశాంత్, జంపాల సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రధాని మోడీ చిత్రపటం ఏర్పాటు చేయాలి



**భువనగిరి, ఏప్రిల్ 2(మనం న్యూస్):** భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఫ్లెక్సీలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటం ఏర్పాటు చేయాలని కలెక్టర్ కార్యాలయ పాలన అధికారి సి. జగన్మోహన్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ మాట్లాడుతూ రేషన్ షాపులలో సన్న బియ్యం ప్రారంభోత్సవ పంపిణీ కార్యక్రమంలో ఏర్పాటు చేసినటువంటి ఫ్లెక్సీలో ప్రధాని నరేంద్ర మోది చిత్రపటం ముద్రించాలని అలాగే రేషన్ షాపులలో నరేంద్ర మోది మరియు కేంద్ర మంత్రుల ఫోటోలు ఏర్పాటు చేయాలని కోరుచున్నామని, ఈ సన్న బియ్యం పంపిణీలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉన్నందున కచ్చితంగా దేశ ప్రధాని నరేంద్రశ్రీ మోది చిత్రపటాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరుచున్నామని, అదేవిధంగా రేషన్ షాప్ లో ప్రతి వినియోగదారునికి రిసిప్ట్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుచున్నామని అన్నారు. కాంగ్రెస్ నాయకులకు ఏమైనా చిత్తశుద్ధి ఉంటే ఈరోజు పంపించిన సన్నబియ్యంలో కేంద్రం వాటా ఎంత రాష్ట్రం వాటా ఎంతో బహిరంగ చర్చలకు రావడానికి కాంగ్రెస్ నాయకులు సిద్ధంగా ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులకు ఏమైనా చిత్తశుద్ధి ఉంటే బహిరంగ చర్చలకు రావాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చందా మహేందర్ గుప్తా, దుర్గపతి లక్ష్మీనారాయణ గౌడ్, పట్నం కపిల్, ఛిరిక సురేష్ రెడ్డి, బాల్ రెడ్డి, మంగు నరసింహారావు, రాళ్ల బండి కృష్ణ చారి, రత్నపురం శ్రీశైలం, కానుకుంట రమేష్, కొలిచెలిమా మల్లికార్జున్, గుర్రం ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ట్రాలీని ఢీకొని వ్యక్తి మృతి

**పెన్ పహాడ్, ఏప్రిల్ 2 (మనం న్యూస్):** రోడ్డుపై అజాగ్రత్తగా ట్రాక్టర్ ట్రాలీని నిలిపి ఎటువంటి సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో అట్టి ట్రాక్టర్ ట్రాలీని ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామ శివారులో చోటుచేసుకుంది ఎస్సై కస్తాల గోపికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జే జే నగర్ కు చెందిన చినపంగు జనార్థన్ (36) అనే వ్యక్తి తన ఆటోలో రాత్రి గంటల 9:30 నిమిషముల సమయంలో గరిడేపల్లి మండలం పొనుగోడు నుండి సూర్యాపేట వైపుకు వెళుతుండగా మార్గ మధ్యలో సింగారెడ్డి పాలెం గ్రామ చివరికి రాగానే రోడ్డుపైన గ్రామానికి చెందిన చింతకాయల బాలకృష్ణ అనే వ్యక్తి తన ట్రాక్టర్ ట్రాలీని ఎటువంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా రోడ్డుపై నిలపగా జనార్ధన్ ఆటో అదుపుతప్పి ట్రాక్టర్ ట్రాలీ వెనకవైపుగా ఢీకొట్టగా అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. అతని భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.



# మూటకొండూరులో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

- గ్రామాల్లో నెలకొన్న పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందించాలి
- మాటూరి బాలరాజుగౌడ్ సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు డిమాండ్.



**మోటకొండూర్, ఏప్రిల్ 2 (మనం న్యూస్):** మోటకొండూర్ సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని, మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని మండల తహసిల్దార్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున లబ్ధిదారులతో మహాధర్నా ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మండల డిప్యూటీ తాహసిల్దార్ వేములపల్లి జయలక్ష్మికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ మహా ధర్నాకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడు పాల్గొని మాట్లాడుతూ మోటకొండూరు మండలం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు అయినప్పటికీ మండలాల పునర్విభజన వల్ల పాలన వికేంద్రీకరణ జరిగి అభివృద్ధిలో సమతుల్యం వేగవంతమైన మార్పు వస్తుందని ప్రజలు ఆశించారని కానీ చిత్తశుద్ధి లేని పాలకుల వైనం వల్ల ప్రజలు ఆశించిన ఫలితాలు అందకపోవడం, పాలకుల వైఫల్యాలు మూలంగా జిల్లాలో అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని ఇప్పటికే అనేక గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు, పెండింగ్ సమస్యలు, అండర్ డ్రైనేజీ సిసి రోడ్లు, మంచినీటి సమస్యలు, బీటి రోడ్ల సమస్యలు, లింకు రోడ్ల సమస్యలు చాలా వరకు పెండింగ్లో ఉన్నాయని , ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించకపోవడంతో ప్రజలు నిరాశ చెందుతున్నారని, ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు మరుగుదొడ్లు, వృద్ధాప్య వితంతు పెన్షన్ వెంటనే అందించి ఇబ్బందులు లేకుండా చూడాలని సిపిఎం పార్టీ అనేక పోరాట కార్యక్రమాలు నిర్వహించి కొన్ని సమస్యలు సాధించగలిగిందని, అయినా పాలకుల మొద్దు నిద్ర వల్ల సాగు త్రాగునీరు వైద్యం, విద్య భూ సమస్యలు, వేతనాలు, రహదారులు, డ్రైనేజీ లాంటి సామూహిక సమస్యలు మరియు ఇలాంటి అనేక సమస్యలు సాధనకై పోరాటం నిర్వహిస్తున్నామని అన్నారు. మండల కేంద్రంలో చుట్టుముట్టు గ్రామాల విద్యార్థిని విద్యార్థులు అనేక మంది వేయ ప్రయాసలకు ఓర్చి చదువుల కోసం దూరా ప్రాంతాలకు ఇబ్బందులు పడుతూ వెళ్తున్నారని తక్షణమే మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్న పట్టించుకోని ప్రజా ప్రభుత్వమని పోలీస్ స్టేషన్ మండల తాసిల్దార్ మండల ప్రజా పరిషత్ వీటన్నింటికీ ప్రభుత్వం పక్కా భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత నెల రోజులుగా సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాలను సందర్శించి పేరుకుపోయిన సమస్యలను గుర్తించి ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకోవడం జరిగింది.ఈ మహా ధర్నా ముట్టడి కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు, మండల కమిటీ సభ్యులు కొల్లూరి సుధాకర్, ఖాళీయా ,యాదయ్య బెల్లంకొండ లక్ష్మి ,కొల్లూరి రమేష్ , గంజి సంతోష, ఉండాడి బాల నరసమ్మ, కొల్లూరి శ్రీహరి, మలగా సత్తమ్మ, గణేష్, కొల్లూరు నాగరాజు, బైరపాక సర్వేయ్య ,నాయక్ శంకర్, బోగారం చంద్రమ్మ, కుర్రకంటి నరసమ్మ, అంగడి రాములు, ఖండాలు కళమ్మ, యమునా, అనసూయ, హేమలత, మంగళపల్లి చంద్రకళ, ఆసం చంద్రకళ, సంపూర్ణ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ అధ్యక్షులుగా రమేష్



**గరిడేపల్లి,ఏప్రిల్ 2,(మనం న్యూస్):** ఏఐటీయూసీ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం గరిడేపల్లి మండల అధ్యక్షుడుగా బెజ్జం రమేష్ ఎన్నికైనట్లు మండల సిపిఐ కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు,ఏఐటీయూసీ జిల్లా జాయింట్ సెక్రెటరీ సుధాకర్ రెడ్డి లు బుధవారం తెలిపారు.భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు ప్రకటించారు.ఉపాధ్యక్షులుగా నందిపాటి వినోద్,ప్రధాన కార్యదర్శిగా నెమలి వీరయ్య,సహాయ కార్యదర్శిగా ఆనందరావు,కోశాధికారిగా పిట్ట శ్రీను తో పాటు గౌరవ అధ్యక్షులుగా ఎడవల్లి వెంకటేశ్వర్లు,గౌరవ సలహాదారులుగాఎస్.కె పెద్ద మస్తాన్,మాచర్ల రవి,కమిటీ సభ్యులుగా మైసయ్య సతీష్ రామకృష్ణ లు ఎన్నికైనట్లు వారు ప్రకటించారు.

# శ్రీ లక్ష్మీనరసింహా స్వామి తాపీ కార్మిక సంఘం ఎలాంటి ఎన్నికలు నిర్వహించలేదు

- మళ్లీ రిపీట్ అయితే చర్యలు తప్పవు
- ఆకుల రవి

**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 2 (మనం న్యూస్)** యాదగిరిగుట్ట పట్టణంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి తాపీ కార్మిక సంఘం సుమారుగా 200 మందితో 1978 స్థాపించారు. ఈ సంఘంలో కొందరు సంఘా విచ్ఛిన్నానికి పూనుకొని సంఘం నుండి బయటకు వెళ్లి వేరే సంఘం పెట్టుకొని మా సంఘం ఆస్తుల పైన కన్నేసి మా సంఘాన్ని విచ్ఛిన్నం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని ఇలాంటి చర్యలకు భయపడేది లేదని వారిపై త్వరలోనే చట్టప్రకారంగా చర్యలు తీసుకుంటామని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి తాపీ కార్మిక సంఘం అధ్యక్షుడు ఆకుల రవి అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 47 సంవత్సరాల క్రితం శ్రీ లక్ష్మీనరసింహ తాపీ కార్మిక సంఘం ఏర్పాటు చేసుకొని సంఘాన్ని పటిష్ట పరుస్తూనే ఇటు కార్మికులకు ఇంటి యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎన్నో సమస్యలను అధిగమిస్తూ సొంత నిధులతో స్థలాన్ని కొనుగోలు చేయడం జరిగిందని కొద్ది రోజులు మంచిగా ఉన్న తాపీ కార్మిక సంఘాన్ని కొంతమంది వ్యక్తుల దురాలోచనతో సంఘంలో చీలిక తీసుకువచ్చి కార్మిక సంఘం యొక్క ఆస్తులను కబలించాలనే కుట్ర పన్నుతున్నారని వారు ఎన్ని కుట్రలు పండిన వాటిని ఛేదించి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి తాపీ కార్మిక సంఘాన్ని పటిష్టం చేస్తామని అన్నారు. గత రెండు మూడు రోజుల కింద శ్రీ లక్ష్మీనరసింహస్వామి తాపీ కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించినట్లు వాళ్లు పత్రికల్లో ప్రకటన ఇవ్వడం హేయమైన చర్య అని వాళ్లు వేరే కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారని దానిపైన వాళ్లు ఏ ఎన్నిక జరుపుకున్నాం మాకు ఎలాంటి అభ్యంతరం లేదని మా కార్మిక సంఘం పేరు చెప్పుకొని ఎలాంటి చర్యలకు పూలుకున్న వారిపైన చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని అన్నారు. రిజిస్టర్ అయిన సంఘం శ్రీ లక్ష్మీనరసింహస్వామి తాపీ కార్మిక సంఘం (1131) రిజిస్ట్రేషన్ జరిగింది. ఇది 1978 స్థాపించాము. అయితే కొంతమంది మా పై మా సంఘంపై గిట్టని వారు లేనిపోని గొడవలు సృష్టించి కలిసున్న కార్మికుల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారు. వీరిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి కోర్టులో వేయడం జరిగింది . ఈ యొక్క సంఘ భవనము కోర్టు పరిధిలో ఉండంగా కావాలనే దురుదేశ్యంతో కొంతమంది పెద్దమనుషుల సహకారంతో సంఘంలో విభేదాలు సృష్టించాలని కొత్తవారిని చేర్చుకొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి తాపీ కార్మిక సంఘం పేరుమీద నూతన కమిటీ వేయడం జరిగింది. వెళ్లిపోయిన వారు మా యొక్క సంఘం పేరు చెప్పడం సిగ్గుచేటని దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము అని అన్నారు. మా.. సంగములో వెళ్లిపోయిన వారు మా సంఘం పేరు చెప్పుకోవడాని మా సంఘం పూర్తిగా వ్యతిరేకరిస్తూ దీనిని పూర్తి బాధ్యత ఆ సంఘం వహించాలని వీరిపై కోర్టును ఆశ్రయిస్తామని మేం కోరుతున్నాము. శ్రీ లక్ష్మీనరసింహస్వామి తాపీ కార్మిక సంఘం కార్మికులను కలిసిమెలిసి ఉన్న వాళ్ళము విడగొట్టాలని వాళ్లకు లేనిపోని ఆశ చూపి కమిటీలు వేస్తున్నారు. లక్ష్మీనరసింహస్వామి తాపీ కార్మిక సంఘం మా యొక్క కమిటీ మా సంఘం పేరు ప్రకటించడం దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇట్టి కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శెట్టి గోపాల్ యాదవ్, అధ్యక్షులు ఆకుల రవి యాదవ్, ఉపాధ్యక్షులు పల్లెపాటి మాధవులు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కొనపాకల విటల్ హోలిదాసరి, సహాయ కార్యదర్శి పబాల చంద్రయ్య వంశరాజ్, కోశాధికారి దూసెట్టి గోపాల్ గౌడ్, కార్యవర్గ సభ్యులు జక్కుల చంద్రయ్య యాదవ్,బండి అశోక్ గౌడ్ , మామిండ్ల నాగరాజు మాదిగ, పిన్నం సీతయ్య ముదిరాజ్, మాటూరి సోమేశ్ గౌడ్, చుక్కల బిక్షపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# సోదరుల దయా హృదయం

- పూజారి ఏడాది వేతనం భరిస్తున్న సంకరమద్ది నాగార్జున రెడ్డి, శ్రవణ్ రెడ్డి
- పూజారి సంక్షేమం కోసం ముందుకు వచ్చిన యువకులు

**పెన్ పహాడ్, ఏప్రిల్ 02 (మనం న్యూస్):** మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు సంకరమద్ది నర్సిరెడ్డి - కలావతి దంపతుల కుమారులు నాగార్జున రెడ్డి, శ్రవణ్ రెడ్డి తమ సొంత నిధులతో గ్రామ దేవాలయ పూజారికి ఏడాది వేతనాన్ని భరిస్తున్నట్టు బుధవారం ప్రకటించారు. స్వచ్ఛందంగా నెల జీతం అందజేయనున్న సోదరులు ఈ నెల నుండి వచ్చే ఏడాది మార్చి వరకు నెలకు 5వేల రూపాయల చొప్పున మొత్తం సంవత్సరం పాటు పూజారికి వేతనం అందించనున్నారు.

**పూజారి కోసం భక్తుల పోరాటం –**

**సోదరుల సాయంతో పరిష్కారం...**

కాకతీయుల కాలానికి చెందిన అపురూప శిల్ప కళా సంపదగా ఉన్న త్రికూటేశ్వర ఆలయంలో పూజారి సమస్యను గ్రామస్తులు, భక్తులు, ఆలయ ట్రస్టు నిర్వాహకులు నిరంతరం ఎదుర్కొంటూ వచ్చారు. పురావస్తు శాఖ పరిధిలో ఉన్నప్పటికీ, దేవాదాయ శాఖ పరిధిలో లేకపోవడంతో ప్రభుత్వ సహాయం అందడం లేదు. దీంతో ఆలయ పూజారి నెలవారి వేతన బాధ్యత నాగార్జున రెడ్డి శ్రవణ్ రెడ్డి తీసుకోవడంతో సమస్యకు పరిష్కారం లభించినట్లయింది.

**పుట్టిన ఊరుకు కృతజ్ఞతగా సేవా కార్యక్రమాలు...**

లండన్లో స్థిరపడిన నాగార్జున రెడ్డి, హైదరాబాద్లో సాఫ్ట్వేర్ ఇంజనీర్గా పనిచేస్తూ రాజకీయ నాయకుడిగా ఎదుగుతున్న శ్రవణ్ రెడ్డి గ్రామ అభివృద్ధికి తమ వంతు సహాయం అందించాలనే సంకల్పంతో ముందుకు వచ్చారు.

**హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు – సేవా భావానికి అభినందనలు...**

గ్రామ అభివృద్ధి కోసం తమ తండ్రి నర్సిరెడ్డి జ్ఞాపకార్థం భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సోదరులు తెలిపారు. ఆలయ ట్రస్టు సభ్యులు , భక్తులు, గ్రామస్తులు వారి నిర్ణయాన్ని హర్షిస్తూ సోదరులకు అభినందనలు తెలిపారు.



# చలివేంద్రం ఏర్పాటు చేసిన ఎంపీపీ



**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 2 (మనం న్యూస్):** కొండమల్లెపల్లి మండల కేంద్రంలోని కొండమల్లేపల్లి బస్ స్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద రెండు చలివేంద్ర కేంద్రాలను బుధవారం కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఏర్పాటు చేసి చలివేంద్ర కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించరు.బస్ స్టాండ్ వద్దనున్న చలివేంద్ర కేంద్రాన్ని ఎs రమేష్ బాబు ప్రారంభించారు.అనంతరం దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సామాన్య ప్రజల దాహార్తిని తీర్చడం కొరకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సలహాదారులు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కొండమల్లెపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్యా నాయక్, ఏరుకొండ రాము, ఇస్లావత్ సురేష్ నాయక్,కందుల వెంకట్ రెడ్డి, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం రాజీలేని పోరాటాలు చేస్తుంది




**వలిగొండ, ఏప్రిల్ 2(మనం న్యూస్):** అఖిల భారత యువజన సమాఖ్య వలిగొండ మండల 4 వ మహాసభలు శివశక్తి ఫంక్షన్ హాలులో బుధవారం జరిగాయి. ఈ మహాసభకు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్, పెరబోయిన మహేందర్ పాల్గొని మాట్లాడుతూ ఏఐవైఎఫ్ సమాజ హితాన్ని, ప్రజా వ్యతిరేక విధానాలపై కేంద్ర, రాష్ట్ర పాలకుల తీరును నిరసిస్తూ నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తుందని, రాజీలేని పోరాటాలు చేస్తుందని అన్నారు. ప్రధానంగా గ్రామాలలో యువత బెట్టింగులకు వివిధ మాదక ద్రవ్యాలకి దూరంగా ఉండాలని యువత మంచి మార్గంలో నడవాలని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని అన్నారు. అనంతరం నూతన మండల కమిటీ ఎన్నిక మండల అధ్యక్షులుగా మారోజు నరసింహ చారి, మండల కార్యదర్శిగా సుద్దాల సాయికుమార్, ఉపాధ్యక్షులుగా కూరేళ్ళ దేవేందర్, సహాయ కార్యదర్శిగా గుండేగాని నాగరాజు, కోశాధికారిగా మేడి దేవేందర్, 15 మంది తో కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ సమావేశంలో సలిగంజి కృష్ణ కుమార్, బాలగోని రాజు, కందుకూరి వినయ్, సలిగంజి ప్రదీప్, మెట్టు లక్ష్మీనారాయణ, సంఘీ కృష్ణ, నార్కట్పల్లి మచ్చగిరి, కట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



**-గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నరసయ్య గౌడ్**

**ఆత్మకూర్(ఎం), ఏప్రిల్ 2 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)లో బుధవారం స్థానిక గౌడ సంఘం కార్యాలయంలో బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, రంగ సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు నాతి రాజు గౌడ్, డైరెక్టర్ రంగ స్వామి గౌడ్, లోడి శ్రీను గౌడ్, నాయకులు గుండెగాని ఐలయ్య గౌడ్, యువనాయకులు చెరుకు విష్ణు గౌడ్, చెరుకు శ్రీను గౌడ్, రాగటి సత్యనారాయణ గౌడ్, బూడిద శేఖర్ గౌడ్, నర్సింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం దిష్టి బొమ్మ దహనం




**ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 2 (మనం న్యూస్):** విద్యా వ్యవస్థ పై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మొండి వైఖరి నశించాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీయారెస్వీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్బంగా బీయారెస్వీ జిల్లా అధ్యక్షులు దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్టంలో విద్యా వ్యవస్థ గాడి తప్పిందని కనీసం పర్యవేక్షణ చేసే సమయం కూడా ముఖ్యమంత్రికి లేదని అలాగే సెంట్రల్ యూనివర్సిటీ లో 400 ఎకరాల భూమిని రేవంత్ రెడ్డి తన అనుచరులకు అప్పనంగా కట్టాబేడుతున్నారని, అక్కడ ఉన్న విద్యార్థుల మీద అక్రమ కేసులు పెట్టించి లాఠీ ఛార్జ్ చేసి దాడులు చెస్తున్నారని విమర్శించారు. తక్షణమే ఈ నిర్ణయంని వెనక్కి తీసుకుని ఆ భూములు యూనివర్సిటీకి ఇవ్వాలని అన్నారు. లేని యెడల రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీయారెస్వీ మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి మహేష్, పట్టణ అధ్యక్షులు గడ్డం సతీష్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి బెజ్జరబోయిన మహేష్, ఉపాధ్యక్షులు గట్టు విశాల్, కార్యదర్శి వినయ్, యూత్ ప్రధాన కార్యదర్శి యాస మహేందర్ రెడ్డి, యూత్ ఉపాధ్యక్షులు నూనెముంతల విజయ్, సోషల్ మీడియా కన్వీనర్ ఎలగందుల విజయ్, కో కన్వీనర్ అహ్మద్, నాయకులు మని కుమార్, బాకీ శ్రీధర్, అకిరెడ్డి శ్రవణ్, యేటా మల్లికార్జున, మాధా నరేష్, మాచగిరి, వీరారెడ్డి, కదిరే నవీన్, యేటా శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్




**ఆత్మకూర్(ఎం), ఏప్రిల్ 2( మనం న్యూస్):** బహుజన వీరుడు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి సందర్బంగా పల్లెర్ల గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో వారి విగ్రహం వద్ద నివాళులుర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బహుజన పోరాట యోధుడు, సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాటుపడిన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్. ఆ మహనీయుడికి ఇవేమా నివాళి వారి ఆశయ సాధనకై అడుగులు వేస్తూ వారి పోరాట స్ఫూర్తితో ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు నోముల లక్షమయ్య గౌడ్, ఉపాధ్యక్షులు లోడి శ్రీహరి గౌడ్, కార్యదర్శి నోముల కిష్టయ్య గౌడ్, పెదగాని వెంకన్న గౌడ్, లోడి నాగరాజు గాడ్, నోముల శేఖర్ గౌడ్, నోముల దేవయ్య గౌడ్, లోడి వెంకన్న గౌడ్, తండ మచ్చగిరి గౌడ్, గౌడ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలకు మంత్రి పదవి ఇస్తావా లేదా ముఖ్యమంత్రి కి రాజీనామా చేస్తావా

- ఎన్ని అరెస్టులు చేయించిన మా ఉద్యమం ఆగదు
- సేవలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోర్ర చందు నాయక్




**కొండమల్లేపల్లి ఏప్రిల్ 2 (మనం న్యూస్):** దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి లో ఈరోజు పోలీసు అధికారులు సేవలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందు నాయక్ పోలీసులు అరెస్టు చేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన లంబాడీల అస్తిత్వం ఆత్మగౌరవంతో చెలగాటం ఆడుతున్నారని నాలుగు శాతం ఉన్న రెడ్లకు అన్ని పదవులు అయితే 10 శాతం ఉన్న గిరిజన ఎమ్మెల్యేకు ఎందుకంత అన్యాయం రేవంత్ రెడ్డి ప్రభుత్వం లంబాడి కులానికి చెందిన మంత్రివర్గంలోకి చోటు కల్పించాలని సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందు నాయక్ డిమాండ్ చేశారు లంబాడలకు ₹మంత్రివర్గంలో స్థానం కల్పించకుంటే రాబోయే స్థానిక సంస్థలో ఎన్నికలలో మా తడాఖా చూపిస్తాం కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తాం₹ సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపడుతూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు

# కాంగ్రెస్ దుర్మార్గాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడతారా





- బిజెపి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్

**భువనగిరి, ఏప్రిల్ 2(మనం న్యూస్):** భారతీయ జనతా యువమోర్చా భువనగిరి పట్టణశాఖ అధ్యక్షులు కానుకుంట్ల రమేష్ కోటి ఆధ్వర్యంలో భువనగిరిలోని స్థానిక వినాయక చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయకుండా పోలీసులు అడ్డుకోవడంతో పోలీసులకు కార్యకర్తలకు మధ్య తోపులాటలు జరిగాయి. కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ మాట్లాడుతూ హెచ్సియూ లో జరుగుతున్న దుర్మార్గాన్ని ప్రశ్నిస్తున్న నాయకులను అక్రమంగా నిర్బంధించడాన్ని, కేసులతో ప్రభుత్వం కట్టడి చేయాలని ఆలోచిస్తుంది. ఈ ఆలోచనని మానుకొని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 4 00 ఎకరాల పచ్చటి చెట్లను నరకకుండా అది యూనివర్సిటీలోనే భాగంగా ఉండే విధంగా చేయాలని బిజెపి తరపున డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో కాంగ్రెస్ నాయకులు రియల్ ఎస్టేట్ బ్రోకర్స్ గా మారారు. కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్సీయూ యూనివర్సిటీ భూములను వదిలిపెట్టకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఇందిరమ్మ రాజ్యం అని చెక్కభజన చేస్తున్న కాంగ్రెస్ నాయకులారా ఇందిరమ్మ ఇచ్చిన యూనివర్సిటీని ఈరోజు మీరే అమ్ముకోవడం సిగ్గుచేటు, వెంటనే మీ ఇందిరాగాంధీ ఆశ సాధనాలు మీకు గుర్తుంటే ఈ యూనివర్సిటీ జాగాలను యూనివర్సిటీకే వదిలేసి మీ ఇంద్రమ్మ ఆశయాలు సాధించడానికి కృషి చేయండి అని ఆయన కాంగ్రెస్ నాయకులకు హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాయ దశరథ, బీజేవైఎం నాయకులు మంగు నరసింహారావు, రత్నపురం శ్రీశైలం, బట్టు క్రాంతి, బూరుగు మణికంఠ, తీరాల శంకర్, గుర్రం ప్రవీణ్ రెడ్డి, కొల్లి చెలిమ మల్లికార్జున్, రత్నపురం ప్రవీణ్, బోడ సామి, రావుల సంతోష్, కొత్త మహేందర్, నరాల రమేష్, బోనగిరి సిద్దు, ముత్యాల సాయికిరణ్, బిజెపి నాయకులు చందా మహేందర్ గుప్తా, జనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, నీలం రమేష్, లక్ష్మీనారాయణ, కోటేష్, శ్రీశైలం, కృష్ణ చారి, సంతోష్, నాగరాజు, రామకృష్ణ, ఉషాకిరణ్, సురేష్ రెడ్డి, నాగరాజు, కుమార్, నరేష్, కొండల్, సతీష్, శివ, సన్నీ, నవీన్, ప్రేమ్, నర్సింగ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకులు ఆకుల ముత్యం గౌడ్ కన్నుమూత

- ఆకుల ముత్యం గౌడ్ మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు
- ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి

**ఆత్మకూర్(ఎం), ఏప్రిల్ 2 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (యం) మండలం ఉప్పలపహడ్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఆకుల సరిత భర్త ఆకుల ముత్యం గౌడ్ అనారోగ్య కారణంగా మరణించారు. వారి కుటుంబాన్ని ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ముత్యం గౌడ్ సేవలు బీఆర్ఎస్ పార్టీ మరువదు అన్నారు. అదేవిధంగా పార్టీ దాతల నుంచి 1,67,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ ఎమ్మెల్యే అందజేశారు. దాతలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రూ. 10,000, కొప్పుల హరీదీప్ రెడ్డి( కే హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆత్మకూరు) రూ. 20,000, బీసు చందర్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు రూ. 10,000, బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, కురెళ్ళ తాజా మాజీ సర్పంచ్ రూ. 10,000, ఏనుగు దయాకర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ ఆత్మకూరు రూ. 10,000, పెసరు గిరిజా గోపాల్ రెడ్డి పుల్లాయి గూడెం తాజా మాజీ సర్పంచ్ రూ. 10,000, గనగాని మాధవి మల్లేశం గౌడ్ పోతిరెడ్డిపల్లి తాజా మాజీ సర్పంచ్ రూ.10,000,సామ వరలక్ష్మి శ్రీనివాసరెడ్డి రూ.10,000, కప్రాయపల్లి తాజా మాజీ సర్పంచ్లగ్గాని రమేష్ గౌడ్, పారుపల్లి తాజా మాజీ సర్పంచ్ రూ. 5000, యాస కవితా ఇంద్రారెడ్డి తాజా మాజీ ఎంపిటిసి ఆత్మకూరు రూ. 5000, పంజాల వెంకటేష్ గౌడ్ మాజీ సర్పంచ్ రాయిపల్లి రూ. 5000, సామ తిరుమల్ రెడ్డి తాజా మాజీ సర్పంచ్ మొరిపిరాల రూ. 5000,కోల సత్తయ్య గౌడ్ తాజా మాజీ సర్పంచ్ కోరటికల్ రూ. 5000, బబ్బూరి రమేష్ గౌడ్ తాజా మాజీ సర్పంచ్ మెదుగుబావి గూడెం రూ. 5000, కల్వల అంజయ్య సారాగండ్ల తాజా మాజీ సర్పంచ్ రూ. 5000 యాస అంజిరెడ్డి టి రేపాక గ్రామశాఖ అధ్యక్షులు రూ. 5000, దొండ కమలమ్మ పురుషోత్తం రెడ్డి రాఘవపురం తాజా మాజీ సర్పంచ్ రూ. 5000, నాయిని నర్సింహారెడ్డి తాజా మాజీ సర్పంచ్ పల్లెర్ల రూ. 5000, ఏనుగు రాంరెడ్డి 5000, మామిడి లలితా మహన్ రెడ్డి మొదుగుంట తాజా మాజీ సర్పంచ్ రూ. 5000, పంజాల సుమతి శ్రీనివాస్ గౌడ్ తాజా మాజీ సర్పంచ్ రాయిపల్లిరూ. 5000, గడ్డమీది రమేష్ గౌడ్ మాజీ సర్పంచ్ టి రేపాక రూ. 5000పొనగాని జహంగీర్ రూ. 3000 పిఎఫ్ గార్డెన్ ఆత్మకూర్, కాలే మల్లేష్ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లెపహడ్ రూ. 2000, మల్లెల పర్వతాలు రూ. 2000, రహీంఖాన్ పేట మాజీ సర్పంచ్ దాతలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, వివిధ గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీ మహాధర్నలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 2 (మనం న్యూస్):** బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ఆమోదించాలని నిరసిస్తూ బుదవారం ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంక్షేమ సంఘాలకు మద్దతుగా చలో ఢిల్లీ మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖతో కలసి రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ బీసీ జన గణనకు రోల్ మోడల్ గా తెలంగాణ నిలుస్తుందని దీనికి భూమిక పోషించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల మనసులో చిరస్థాయిగా నిలుస్తారని అన్నారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు ప్రవేశపెట్టి ఆమోదించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని అదేవిధంగా దేశంలోని అన్ని రాష్ట్రాలలో బీసీ కులగణనను చేసి పార్లమెంటులో ప్రధాని నరేంద్ర మోడీ బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి**

ఈ సందర్భంగా ముక్య అతిథిగా పాల్గొన్న శంకర్ నాయక్ .. నూతనగా ఎన్నికైనందున వారిని వేదిక పై ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఏ మ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఆసరాగా ఉండేందుకు రేషన్ లో ఇస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని ప్రజలు తినడానికి అనుగుణంగా లేకపోవడం తో బియ్యం తప్పు దారి పట్టించి కొందరు దందాలు చేసి డబ్బులు పోగుచేసుకుంటున్నారని అన్నారు ... ప్రభుత్వ ధనం వృథా అవ్వడమే కాక నిరుపేదలకు ఎలాంటి ఉపయోగం లేకుండా ఉందనే ఉద్దేశంతో.. పేదల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పంపిణీ చేసి కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని మరోసారి నిరూపించింది అని అన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన ప్రతీ ఒక్కరి సంక్షేమం కోసం సాగుతుందని అన్నారు.... ఈ సందర్భంగా పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు .. రేషన్ కార్డు కలిగిన ప్రతీ ఒక్క నిరుపేద కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. అనంతరం ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడు తూరాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకం పంపిణీ కార్యక్రమం నిరుపేదలకు వరంలాంటిదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పంపిణీ చేస్తున్న సన్నబియ్యం పథకం దేశ చరిత్రలోనే ఆదర్శంగా నిలుస్తుంద న్నారు. గతంలో రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేసిన దొడ్డు బియ్యం పేదల కడుపు నింపడం లేదని ఆలోచించి పేదలంతా తినేలా సన్నబియ్యం పథ కానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. సన్న బియ్యం పంపిణీ వల్ల రేషన్ బియ్యం అక్రమ రవాణ ఉండదన్నారు. నిరుపేదల సంక్షేమమే ధ్యేయం గా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందనడా నికి సన్నబియ్యం పంపిణీ నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిలా శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామావత్ బాలు నాయక్,మండలం కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరావు, కూరాకుల చిన రామయ్య,గోపగానిహనుమంతు, మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్. టీ సెల్ అధ్యక్షులు దశరథ నాయక్, బండి నరసింహ, కొర్ర అశోక్, బొడ్డు పల్లి నారాయణ,బంగారు నాయక్,నక్క వెంకటేశ్వర్లు,పిట్టల వెంకయ్య, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు హనుమయ్య,డీలర్ లు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలతో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు

**మొదటి పేజీ తరువాయి**

ముందుగా మునగాల మండలంలోని ఎంపీఓ తార శ్రీనివాసరావు అకాల మరణం పట్ల కలెక్టర్ అతని కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు, అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం ద్వారా జిల్లాలో నిరుద్యోగులైన యువతీ యువకుల కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించి అందరికీ తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయాలన్నారు. దరఖాస్తుదారులకు సలహాలు సూచనల కొరకు సిబ్బందిని నియమించాలని సూచించారు. జిల్లాలో 4549 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయడం జరిగిందని ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అర్హత ఉన్నవారికి మంజూరి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జరిగిన పనుల వివరాలు, మిగిలిన నిధులను నివేదిక ద్వారా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 5000 కంటే ఎక్కువ జనాభ ఉన్న గ్రామాలలో సోలార్ విద్యుత్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు స్కూల్ యూనిఫామ్స్ జాగ్రత్తగా కుట్టాలన్నారు, మహిళా సంఘాలకు మాస్టర్ ట్రనీస్ ద్వారా ఎంబ్రాయిడరీ, నూతన స్టిచ్చింగ్ విధానాలు నేర్పించాలన్నారు. మహిళ సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 700 కోట్లు రుణాలను అందించడం జరిగిందని తెలిపారు. మహిళా సంఘాలకు కొనుగోలు కేంద్రాలు ఎక్కువగా ఏర్పాటు చేసి, అన్ని కొనుగోలు కేంద్రాలలో రిజిస్టర్లు పెట్టి రైతుల వివరాలు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనప కలెక్టర్ పి రాంబాబు డి ఆర్ డి ఏ పి డి వి అప్పారావు ఎంపీడీవోలు డిపిఎంలు ఐపీఎమ్ లు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు...

**నాగార్జునసాగర్ ఏప్రిల్ 2 మనం న్యూస్ :** మార్చి 21 నుండి ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షలు ఏప్రిల్ 2తో ముగిశాయి. చివరి పరీక్ష వ్రాసిన అనంతరం విద్యార్థులు ఆనందంతో వెను తిరిగారు. మొత్తం 317 మంది విద్యార్థులకు గాను స్థానిక నందికొండ మున్సిపాలిటీ పరిధిలో రెండు పరీక్షా కేంద్రాలను అధికా రులు ఏర్పాటుచేయగా అందులో స్థానిక సెయింట్ జోసఫ్ పాఠశాలలో 200 మంది విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 117 మంది విద్యార్థులు పరీక్ష వ్రాసారు. రెండు పరీక్షా కేంద్రాలలో కలిపి పూర్తి స్థాయిలో 317 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. సైన్స్ పేపరు మినహా మిగతా పరీక్షలన్నీ ఉదయం 9.30 నిముషాలకు ప్రారంభమై మధ్యాహ్నం 12.30 నిమిషాల వరకు కొనసాగింది. వార్షిక పరీక్షలు ప్రారంభం నుంచి చివరి వరకు మొత్తం రెండు పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అటుపోట్లకు తావు లేకుండా సజావుగా పరీక్షలు నిర్వహించామని ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు.

# యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సుదగాని శ్రీ హరి

**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 2 (మనం న్యూస్):** యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సుదగాని శ్రీహరి, ఉపాధ్యక్షునిగా పెంట రమేష్ , జనరల్ సెక్రటరీగా ఐరెని కృష్ణ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు మొగుళ్ళ రాజిరెడ్డి, దండబోయిన గణేష్ యాదవ్ లు ప్రకటించారు . ఈ కార్యక్రమాన్ని యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గుడ్లు స్వామి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికైన వారికి ధృవీకరణ పత్రాలు అందజేశారు.



# ప్రజా సేవకుడు చోటా బాయ్ మృతి



**భువనగిరి, ఏప్రిల్ 2(మనం న్యూస్):** మాజీ కౌన్సిలర్ చోటా బాయ్ భౌతిక కాయాన్ని సందర్శించి 2014, 2019 నివాళులు అర్పించారు. కౌన్సిల్ సభ్యులు చోటా భాయ్ జ్ఞాపకాలను వారు గుర్తు చేసుకున్నారు. అప్పటి కౌన్సిల్లో మా అందరి కంటే పెద్దవాడు చోట బాయ్ వారు ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ ఉండేవారు అని గుర్తు చేసుకున్నారు. నివాళులు అర్పించిన వారు నువ్వుల ప్రసన్న సత్యనారాయణ, పట్నం రోజా శ్రీనివాస్, యాటా భారతమ్మ నాగరాజు, బట్టుపల్లి అనురాధ, పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, పిట్టల సునీత బాల్ రాజ్, ఎన్నబోయిన లలితా జాంగిర్, బర్రె మహాలక్ష్మి రమేష్, తాడెం లావణ్య రాజశేఖర్, చిట్టిపోలు సువర్ణ శ్రీధర్, జై బున్నిసా బేగం, షకీల్, తాడూరు బిక్షపతి, వెల్దుర్తి రరఘునాథ్, ఎండి లైయిక, బింగీ వెంకటేష్, పాశం అమర్, వెలిగే నరేష్, గోమారీ సుధాకర్ రెడ్డి, రాచమల్ల రమేష్, నువ్వుల సుధాకర్ తదితరులు నివాళ్ళు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

- **సీఐ చరమందరాజూ**




**గరిడేపల్లి, ఏప్రిల్ 2(మనం న్యూస్):** పోలీసులతో ప్రజలు మమేకమై ఉండడం కొరకే పోలీస్ ప్రజా భరోసా అని సిఐ చరమందరాజు అన్నారు. సూర్యాపేట జిల్లా ఎస్పీ కొత్తపల్లి నర్సింహ ఆదేశాల మేరకు మండలంలోని పోనుగోడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రాత్రి పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.యువత చెడు అలవాట్లకు పాల్పడకుండా ఉండాలని తెలిపారు.యువత పోలీస్ రికార్డులలో ఒక్కసారి పేరు నమోదైతే భవిష్యత్తులో ఉద్యోగాలు,విదేశాలకు వెళ్లే విషయంలో పాస్పోర్ట్,వీసా పొందే అనుమతులు ఉండవని ఎప్పటికీ అలాగే నిలిచిపోతుందన్నారు.మహిళలను వేధిస్తే కేసులు నమోదు చేసి జీవితకాలం శిక్ష పడేలా పోలీస్ దర్యాప్తు ఉంటుందని తెలిపారు.గ్రామానికి ఒక విలేజ్ పోలీస్ అధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు.మద్యం తాగి వాహనాలు నడపద్దని చిన్నపిల్లలకు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు బాధ్యతలు తీసుకోవాలని,గంజాయి,మాదక ద్రవ్యాలు,డ్రగ్స్ లాంటి చెడు అలవాట్లకు బానిసై జీవితాలను పాడు చేసుకోవద్దని తెలిపారు.సైబర్ మోసాలకు గురి కాకుండా బెట్టింగ్ ప్రకటనలు నమ్మి డబ్బులు బెట్టింగ్ పెట్టి అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకోవద్దని తెలిపారు.నేరాలు-ఘోరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులకు తెలుపవద్దన్నారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో గరిడేపల్లి ,హుజూర్నగర్, పాలకీడు, మఠంపల్లి ఎస్ఐ లు చలికంటి నరేష్, ముత్తయ్య, లక్ష్మీనరసయ్య, బాబు గ్రామస్తులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# మహనీయుల ఉత్సవాల నిర్వహణకు అందరు సహకరించాలి

**మొదటి పేజీ తరువాయి**

అందువల్ల సంఘాల ప్రతినిధులు సమన్వయంతో ఉత్సవాల విజయవంతానికి పూర్తి సహకారం అందించాలని కోరారు.ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రంగం తరపున అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ముందుగా గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్,డాక్టర్ బి. ఆర్ అంబెడ్కర్ జయంతిల సందర్భంగా పారిశుధ్యం,డెకరేషన్ ,టెంట్లు,ఇతర ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.అనంతరం ఏర్పాట్లపై వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిల సందర్భంగా రిజిస్టర్డ్ సంఘం నుండి ఒకరికి మాట్లాడే అవకాశం ఇవ్వాలని, డివిజన్ వారిగా ఉత్సవాలు నిర్వహించాలని, మత్రి గూడ జంక్షన్ కు అంబేద్కర్ జంక్షన్ గా నామకరణం చేయాలని, అంబేద్కర్ విగ్రహానికి బాబు జగ్జీవన్ విగ్రహానికి దండలు వేసేందుకు ఇబ్బంది ఉందని,ఆ సమస్య తొలగించాలని, అంబేద్కర్ కల్చరల్ భవనాన్ని బాగు చేయాలని,ఉత్సవాలకు హాజరయ్యే విద్యార్థులకు ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీరు, మజ్జిగ ఏర్పాటు చేయాలని, టెంట్ వెయ్యాలని, రోడ్డు విస్తరణ సందర్భంగా తొలగించిన జగ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాలను పునరుద్ధరించాలని, జయంతిలతోపాటు, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమం లో అదనపు ఎస్ పి రమేష్, జడ్పి సి ఈ ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, డి సి ఓ పత్యా నాయక్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.